A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 93 మంగళవారం అక్టోబర్ 10 - 2023 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# 2024 ఎన్నికలకు సిద్ధం కండి

## -వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చిన సీఎం జగన్.



ఆంధ్ర ప్రగతి విజయవాడ అక్టోబర్ 09:

"గ్రామస్థాయిలో మన సచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గృహసారథులు, వాలంటీర్లు, మన కార్యకర్తలు, మనల్ని అభిమానించే అందరిని సమాయత్తం చేయండి. ప్రతి విషయాన్ని అందరికి చెప్పండి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ, ప్రతి గ్రామంలో మన పార్టీ జెండాను రెపరెపలాడించాలి. ప్రతి ఒక్కరి ఆశీస్సులు తీసుకుంటూ అడుగులు ముందుకు వేయాలని మరొక్కసారి మనస్ఫూర్తిగా తెలియజేస్తూ మీ అందరికీ రెండు చేతులు జోడించి పేరు పేరున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామ స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా ఈ సందేశాన్ని చేరవేయాలని మనసారా కోరుతున్నాను" అని వైఎస్సార్‌సీపీ ప్రతినిధుల సదస్సులో సీఎం జగన్ పేర్కొన్నారు.

ఎన్నికల సమరానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం సమాయత్తమైంది. పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ పార్టీ శ్రేణులను సమాయత్తపరిచారు. పార్టీ వ్యవస్థలో అత్యంత కీలకమైన మండలస్థాయి నాయకులు మొదలు ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులతో విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వైఎస్సార్ సీపీ సోమవారం నాడు ప్రతినిధుల సదస్సులో సీఎం జగన్ పాల్గొన్నారు. ఈ సదస్సులో 8,500 మందికి పైగా పార్టీ నేతలను ఉత్తేజపరుస్తూ సీఎం జగన్ ప్రసంగించారు. రానున్న ఎన్నికల కోసం వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా గ్రామస్థాయి నుంచి సమేకమవ్వాలని.. నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా అడుగులు వేయాలని సీఎం జగన్ పిలుపునిచ్చారు. ఇక్కడకు వచ్చిన అందరూ నా కుటుంబ సభ్యులు.. నా సేనానులు అంటూ వైసీపీ ప్రతినిధుల సభకు హాజరైన అందరికీ స్వాగతం సీఎం జగన్ పలికారు. ఈ సభకు రాలేకపోయిన గ్రామ స్థాయి నేతలు, కార్యకర్తలు అందరికీ అభినందనలు తెలిపారు.

2





# చంద్రబాబు బెయిల్ పిటిషన్లు కొట్టివేత,

### -సుప్రీం లో క్వాష్ పిటిషన్ తీర్పు నేటికీ వాయిదా.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 09:

టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డుతో పాటు అంగళ్లు అల్లర్లు, ఫైబర్ గ్రిడ్ కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ కేసుల్లో చంద్రబాబు పిటిషన్లను హైకోర్టు తోసిపుచ్చింది. రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్లు అల్లర్ల కేసులో చంద్రబాబు ఏ1గా ఉన్నారు. ఫైబర్ నెట్ కేసులో ఏ25గా ఉన్నారు. ఈ కేసుల్లో బెయిల్ కోసం చంద్రబాబు దాఖలు చేసిన పలు పిటిషన్లపై ఇటీవల వాదనలు ముగియడంతో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేశ్‌రెడ్డి తీర్పులను రిజర్వ్ చేశారు. సోమవారం చంద్రబాబు పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఫైబర్ నెట్, ఐఆర్‌ఆర్, అంగళ్లు కేసుల్లో చంద్రబాబు నిందితుడిగా పరిగణించాలనే పిటిషన్లు కింద కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని, ముందే బెయిల్ మంజూరు చేయడం సరికాదన్న సీఐడీ వాదనలతో ??హైకోర్టు ఏకీభవించింది.

స్కిల్ డెవలప్మెంట్ కేసులో సీఐడీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో తదుపరి విచారణను సుప్రీంకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం చంద్రబాబు పిటిషన్ పై సోమవారం విచారణ చేపట్టింది. చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాదులు హరీష్‌సాల్వే, అభిషేక్ మను సింఘ్వీ, సిద్ధార్థ లూథ్రా సుప్రీంకోర్టులో సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. 17ఏ నిబంధనలను ఒక్కొక్కటిగా బెంచ్ ముందు హరీశ్ సాల్వే వాదనలు వినిపించారు

# రేషన్ పంపిణీకి సర్వర్ సమస్య.

## -ముందుకు సాగని రేషన్ సరుకుల పంపిణీ.

## -8 రోజుల్లో తక్కువ కార్డులకే పంపిణీ.-ఆపరేటర్ల నిరసన.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 09:

రాష్ట్రంలో వారం రోజులుగా రేషన్ పంపిణీ సాగుతున్న సగం మంది కూడా సరుకులు అందించలేకపోయారు కేవలం మూడవ మందికి పంపిణీ చేశారు పౌరసరఫరాల శాఖలో సర్వర్లు మొరాయిస్తుండడంతో రేషన్ సరుకులు పంపిణీ సజావుగా సాగడం లేదు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,48,06,949 మంది కార్డుదారుల ఉన్నారు ఈనెల ఒకటో తేదీ నుంచి 8 తేదీ వరకు 48,88,841 మంది కార్డుదారులకు మాత్రమే రేషన్ సరుకులు ఎండియు పంపిణీ చేశారు ఇంకా 98 లక్షల మందికి పైగా సరుకులు పంపిణీ చేయాల్సి ఉంది. ఎండియు ( మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్) ఆపరేటర్లు రేషన్ డీలర్ నుంచి రోజు ఉదయం బియ్యం పంచదార బస్తాలు తీసుకొని కార్డుదారులకు పంపిణీ చేసేందుకు ఇంటింటికి వెళు తున్నారు సర్వర్ల సమస్యతో ఈపాస్ యంత్రాలు పనిచేయకపోవడంతో లబ్ధిదారుల నుంచి వేలిముద్రలు తీసుకోవడానికి నానా పాటలు పడాల్సి వస్తుంది కార్డుదారుల నుంచి రెండుసార్లు వేలిముద్రలు తీసుకోవాల్సి రావడంతో ఎక్కువ సమయం వృధా అవుతుంది అని ఆపరేటర్లు వాపోతున్నారు.

ఈనెల అక్టోబర్ రేషన్ సరఫరాకు ఈపాస్ యంత్రాలు సరిగా పనిచేయకపోవడంతో వారం రోజులుగా ఇబ్బంది పడుతున్నారు వేలిముద్రలు తీసుకొని సరుకులు ఇవ్వడానికి గంటల తరబడి లో నిలబడుతున్నారంటూ కార్డుదారులు ఎండిఓ ఆపరేటర్లతో వాదనకు దిగుతున్నారు కొన్నిచోట్ల దుర్భాషలాడుతూ తమపై భౌతిక జాడలు దిగుతున్నారంటూ ఎండి ఆపరేటర్ల వాపోతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 9,260 వాహనాలు ఉన్నాయి ఒక్కో వాహనికి సగటున 1500 నుంచి 2500 కుటుంబాలకు సరుకులు అందజేస్తారు ఆన్లైన్ విధానంలో ఈపాస్ యంత్రాల ద్వారా లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకొని వారికి రేషన్ సరుకులను అందజేస్తున్నారు అయితే కొత్త కొన్ని నెలలుగా ఆన్లైన్లో సర్వళ్లు మురాయిస్తుండడంతో ఈ పాసి యంత్రాలు సక్రమంగా పనిచేయడం లేదని స్వయం సమయం చూస్తే ఇక వారం రోజులే మిగిలింది పైగా దసరా దగ్గర పడడంతో రేషన్ సరుకులు తీసుకోవడానికి కార్డుదారులు ఎగబడుతున్నారు ఘర్షణ కూడా చోటుచేసుకున్నాయి

-ఆ విధానాన్ని తొలగించాలి ఆపరేటర్ల సంఘం.

ప్రతి కార్డుదారుడికి నుంచి రెండుసార్లు వేలిముద్రలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేయడంతో తమపై పని ఒత్తిడి పెరిగిందన్నారు దానికి తోడు సర్వర్ సమస్య వేధిస్తున్నాడంతో సరుకుల పంపిణీ ఆలస్యం అవుతుందని ఎండిఓ ఆపరేటర్లు వాపోతున్నారు ఈ విధానాన్ని తొలగించాలని ఎండి ఆపరేటర్లు కోరుతున్నారు.



# సుప్రీంకోర్టులో కేసు వేస్తున్నా: రోజా

టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తనపై చేసిన దారుణ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టులో కేసు వేస్తానని ఏపీ మంత్రి రోజా తెలిపారు. బండారు లాంటి చీడపురుగులను ఏరివేయాల్సిన అవసరం ఉందని, మహిళలను ఒక్క మాట అనాలన్నా భయపడే పరిస్థితి రావాలని అన్నారు. తన గురించి బండారు చేసిన వ్యాఖ్యలు చాలా దారుణంగా ఉన్నాయని ఆమె మండిపడ్డారు. ఒక మహిళ గురించి ఇంత దారుణంగా మాట్లాడటం ఊహ తెలిసినప్పటి నుంచి తనకు తెలియదని చెప్పారు. మహిళల పట్ల ఆయనకు ఉన్న సంస్కారం ఏమిటో తెలిసిందని అన్నారు. తన ఇంట్లో ఉన్న మహిళలకు, నియోజకవర్గంలోని మహిళలకు ఎంత గౌరవం ఇస్తాడో తెలిసిందని చెప్పారు. బండారు వంటి వ్యక్తికు బుద్ధి చెప్పేందుకు తాను పోరాటం చేస్తున్నానని తెలిపారు. ఒకవేళ అరెస్టయి, బెయిల్ వచ్చినంత మాత్రాన ఆయన తప్పు చేయనట్టు కాదని చెప్పారు. బండారు వ్యాఖ్యల వల్ల తన కుటుంబం చాలా అవమానపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేనలు ఉన్నది దిగజారుడు రాజకీయాలు చేసేందుకేనని చెప్పారు.



# 2024 ఎన్నికలకు సిద్ధం కండి సీఎం జగన్.

ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించినప్పుడు వై నాట్ 175, ప్రజలకు ఇన్ని మంచి పనులు చేసినప్పుడు వై నాట్ 175 అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత సీఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని, రాష్ట్రంలో 87 శాతం కుటుంబాలకు సంక్షేమ పథకాలు నేరుగా అందించామన్నారు. నాలుగేళ్ల పాలనలో వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చామని ఉద్ఘాటించారు. గ్రామస్థాయిలోనే సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చామని, ప్రతి 50 ఇళ్లకు ఒకరు ఉండేలా వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చామని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 99 శాతం హామీలను నెరవేర్చామని అన్నారు. వైయస్ జగన్ అంటే మాట నిలబెట్టుకుంటాడని నిరూపించుకున్నామని తెలిపారు. వ్యవస్థలోగానీ, పాలనలోగానీ ఇన్ని మార్పులు తెచ్చిన పార్టీ లేదని ఆనందాన్ని వ్యక్తం చేశారు. "రాబోయేది కురుక్షేత్ర యుద్ధం. పేదవాడికి, పెత్తందార్లకు మధ్య యుద్ధం. పేదవాడి పార్టీ వైయఎస్సార్ సీపీ. రాబోయే రోజుల్లో జరిగేది క్లాస్ వార్. పేదవాడు ఒక వైపు.. పెత్తందారులు మరోవైపు. పేదవాళ్లు మొత్తం ఏకం కావాలి. అప్పుడే పెత్తందార్లను ఎదుర్కోగలము. ఫిబ్రవరిలో వైయస్ఆర్సీపీ మేనిఫెస్టోతో ప్రజల వద్దకు వెళదాం. మార్చిలో ఎన్నికలకు సన్నద్ధమవుదాం" అని పార్టీ ప్రతినిధులకు సీఎం జగన్ సూచించారు.

ప్రజలకు తొలి సేవకుడినని, అధికారం బాధ్యత ఇచ్చిందని అని సీఎం పేర్కొన్నారు. మూడు రాజధానులను ప్రకటించామని, 13 జిల్లాలను 26 జిల్లాలు చేశామని, గతంలో ఎప్పుడూ లేని విధంగా లంచాలు, వివక్ష లేకుండా పథకాలు అందించామని, మ్యానిఫెస్టోలోని 99 శాతం హామీలు నెరవేర్చామని, జగన్ చెప్పాడంటే చేస్తాడంతే అనే నమ్మకం తెచ్చుకొగలిగామని సీఎం జగన్ అన్నారు. 2019లో నాలుగు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయని, ఈ నాలుగేళ్ళల్లోనే అదనంగా 2 లక్షల 27 వేల ఉద్యోగాలు ఇచ్చామని, అంతేకాకుండా రూ.2 లక్షల 35 వేల కోట్లను డీబీటీ ద్వారా అందించామని సీఎం చెప్పుకొచ్చారు.

ఈ 52 నెలల్లో వ్యవస్థల్లో, పాలనలో తీసుకుని వచ్చిన పార్టీ దేశ చరిత్రలోనే లేదని సీఎం గర్వంగా చెప్పారు. ఎన్నికలు మార్చి, ఏప్రిల్ లో జరుగుతాయన్నారు. మన ఆలోచనలను గ్రామ స్థాయిలోకి తీసుకుని వెళ్లాలని, గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి అందరికీ అర్థం అయ్యేటట్లు చెప్పాలని క్యాడర్ కు సీఎం సూచించారు.

2024 ఎన్నికలే లక్ష్యంగా సీఎం జగన్ 4 క్యాంపెయిన్లను ప్రకటించారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్షా క్యాంపైన్ జరుగుతోందని దానిని సెప్టెంబర్ 30న ప్రారంభించామని, నవంబర్ 10 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎవరూ వ్యాధుల బారిన పడకుండా ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.. ఎవరైనా వ్యాధుల బారినపడిన ప్రభుత్వం చేయి పట్టుకుని రోగాల బారి నుంచి బయటకు తీసుకుని రావాలి.. 15,004 సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్షా క్యాంపైన్ జరుగుతోందని, కోటి 60 లక్షల ఇళ్ళను కవర్ చేస్తున్నామని వెల్లడించారు ఎవరికి ఆరోగ్య సమస్యలు రాకుండా జల్లెడ పడుతున్నామని, 5 దశల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.

'వై ఏపీ నీడ్స్ జగన్' (ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి) అనే కార్యక్రమం నవంబర్ ఒకటి నుంచి డిసెంబర్ 10 వరకు 40 రోజుల పాటు నిర్వహిస్తామని సీఎం జగన్ తెలిపారు. 3వ కార్యక్రమం 'బస్సు యాత్రలు' అక్టోబర్ 25 నుంచి డిసెంబర్ 31 వరకు దాదాపు 60 రోజుల పాటు మూడు ప్రాంతాల్లో బస్సు యాత్రలు ఉంటాయని సీఎం జగన్ పేర్కొన్నారు. ఒక్కో టీం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సీనియర్ నాయకులు ఉంటారని, ఎమ్మెల్యేల నేతృత్వంలో సమావేశాలు జరగాలని సీఎం సూచించారు. ప్రతి రోజూ మూడు ప్రాంతాల్లో మూడు బహిరంగ సభలు ఉంటాయని అన్నారు. ఒక్కో నియోజకవర్గంలో పర్యటించి సామాజిక న్యాయం, చేసిన అభివృద్ధి, తీసుకుని వచ్చిన మార్పులను వివరిస్తారని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో బహిరంగ సభలు జరుగుతాయని సీఎం పేర్కొన్నారు. నాల్గవ కార్యక్రమం 'ఆడుదాం ఆంధ్రా' అని ఇది డిసెంబర్ 11 నుంచి జనవరి 15 వరకు ఉంటుందని సీఎం ప్రకటించారు. ప్రభుత్వం నిర్వహించే క్రీడా సంబరం ఇదని, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ముగియగానే ఆడుదాం ఆంధ్రా చేపట్టాలన్నారు సీఎం జగన్ సూచించారు. భారత క్రీడా టీంలో వై నాట్ ఆంధ్రప్రదేశ్ అనే విధంగా క్రీడా ప్రాతినిధ్యం ఉండాలని సీఎం అన్నారు. గ్రామ నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా సంబరాలు జరగాలని మరుగున పడిన పిల్లల టాలెంట్ ను దేశానికి పరిచయం చేసే కార్యక్రమమే ఇది సీఎం జగన్ స్పష్టం చేశారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదవాడి పార్టీ అని రేపు జరిగేది కులాలు, మతాల మధ్య యుద్ధం కాదని, పేద వాళ్ళంతా ఏకం కావాలని జెండా మోసేది, సభల్లో పాల్గొనేది పేదవాడే అని అప్పుడే పెత్తందార్లకు బుద్ధి చెప్పగలుగుతామని సీఎం జగన్ పిలుపునిచ్చారు.

అంతేకాకుండా ఎన్నికల సమయంవరకు మరింత ఉత్సాహాన్ని నింపేలా పార్టీ శ్రేణులకు జనవరి నుంచి ఫిబ్రవరి వరకు జరగబోయే కార్యక్రమాలు గురించి కూడా వివరించారు. జనవరి 1 నుంచి మరో మూడు కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని జనవరి 1 నుంచి వృద్ధాప్య పెన్షన్ పెంపు ఉంటుందని మూడు వేల రూపాయలకు పెన్షన్ పెరుగుతుందని సీఎం తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ పెంచుతున్నామని అన్నారు. ఇక, పది రోజుల పాటు పెన్షన్ పెంపు సంబరాలు ఉంటాయని తెలిపారు. గ్రామ స్థాయిలో జరిగే సంబరాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని పార్టీ ప్రతినిధులకు సీఎం సూచించారు. రెండో కార్యక్రమం వైఎస్సార్ చేయూత అది జనవరి 10 నుంచి జనవరి 20 వరకు జరుగుతుందని రూ.5000 కోట్లు మహిళల ఖాతాల్లో వేస్తామని, ఈ ఒక్క పథకం ద్వారా ఇప్పటి వరకు మహిళలకు 19 వేల కోట్లు ఇచ్చినట్లు అవుతుందని సీఎం అన్నారు. పది రోజుల పాటు సంబరాలు జరగాలని చెప్పారు. మూడవ కార్యక్రమం వైఎస్సార్ ఆసరా అని జనవరి 20 నుంచి 30 వరకు వైఎస్సార్ ఆసరా అందిస్తామని పేర్కొన్నారు. చివరి విడతగా మరో రూ.6500 కోట్లు ఇచ్చి ప్రతి అక్కచెల్లెమ్మలకు తోడుగా నిలబడే కార్యక్రమం ఉంటుందని అన్నారు.

ఇక, ఫిబ్రవరిలో మ్యానిఫెస్టోను ప్రజలకు తీసుకుని వెళ్లే కార్యక్రం ఉంటుందన్నారు. మార్చి నెలలో ఎన్నికలకు సన్నద్ధం కావాలని సూచించారు. "ప్రతి ఇంటికి మన మేనిఫెస్టోను తీసుకెళ్దాం, మనం చేసిన మంచిని గ్రామ గ్రామాన ఇంటింటా అందరికీ తెలియజేసే బాధ్యతను మీ భుజస్కందాలపై మోపుతున్నాను. మీరందరూ కూడా మండల స్థాయి నుంచి పైస్థాయిలో ఉన్నారు. ప్రతి కార్యక్రమం బాగా జరిగేలా చూసే బాధ్యత మీదే. గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలి. గృహసారధులు, వలంటీర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు వీటిపై అవగాహన కల్పించి అందరిని ఒక తాటిపైకి తీసుకురావాలి. అందరిని అడుగులు ముందుకు వేయించే బాధ్యత మీ భుజస్కందాలపై మోపుతున్నానన్నారు.

చంద్రబాబును ఎవరూ కూడా కక్షసాధింపుతో అరెస్టు చేయలేదని సీఎం స్పష్టం చేశారు. చంద్రబాబుపై తనకు ఎలాంటి కక్ష లేదని ఆయన అరెస్టు సమయంలో తాను దేశంలో లేనని, తాను లండన్‌లో ఉన్నప్పుడు ఇదంతా జరిగిందని సీఎం వివరించారు. చంద్రబాబును ఎవరు కక్షసాధింపుతో అరెస్టు చేయలేదని అదే నిజమనుకుంటే కేంద్రంలో బీజేపీ ఉందని, దత్తపుత్రుడు బీజేపీతోనే ఉన్నాడని, రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, సగం బీజేపీ పార్టీ టీడీపీ మనుషులే ఉన్నారుని అయినా కేంద్రంలోని ఇన్‌కం ట్యాక్స్, కేంద్రంలోని ఈడీ చంద్రబాబుపై విచారణ జరిపి అవినీతిని నిరూపించిందని, దోషులను అరెస్టు కూడా చేసిందని సీఎం అన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీలను రాష్ట్రంలో అడుగు పెట్టనివ్వనని చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు అనుమతులు కూడా ఇవ్వలేదని గుర్తి చేశారు.

"ఆనాటికే అవినీతిపరుడని స్పష్టమైన చంద్రబాబుపై విచారణ చేయకూడదట, ఆధారాలు లభించినా అరెస్టు చేయకూడదట, కోర్టులు ఆధారాలతో రిమాండుకు పంపినా కూడా చంద్రబాబును కానీ, గజదొంగల ముఠా వీరప్పను చట్టాలకు పట్టి ఇవ్వడానికి వీలు లేదని ఎల్లోమీడియా, ఎల్లో గజదొంగల ముఠా వాదనలు వినిపిస్తున్నాయి. ఆలోచన చేయండి."– సీఎం జగన్

మన ప్రతిపక్షాలు అన్ని కూడా పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాని, ఎంత మంది కలిసినా కూడా రెండు సున్నాలు కలిసినా లేదా నాలుగు సున్నాలు కలిసినా వచ్చే రిజల్ట్ సున్నానేని సీఎం ఎద్దేవా చేశారు. దత్తపుత్రుడు జీవితమంతా కూడా చంద్రబాబును భుజానికి ఎత్తుకోవడమేనని, చంద్రబాబు దోచుకున్నది పంచుకోవడంలో ఆయన పార్ట్‌నర్ అని సీఎం విమర్శించారు. ఇద్దరూ కలిసి ప్రజలను ఎలా మోసం చేయాలని ఆలోచిస్తారుని, నిజంగా ప్రజలకు మంచి చేయాలని ఆలోచించరని అన్నారు. వీరికి తెలిసిన రాజకీయమంతా కూడా అధికారంలోకి రావడం దోచుకోవడం, పంచుకోవడం, తినుకోవడమే అని ధ్వజమెత్తారు.

"ఈ రోజు మన ధైర్యం మనం చేసిన మంచి. ఆ మంచి ప్రతి ఇంట్లో, ప్రతి గ్రామంలో, ప్రతి నియోజకవర్గంలో జరిగింది. అందుకే వై నాట్ 175 పిలుపుతోనే అడుగులు ముందుకు వేస్తున్నాను.ఈ రోజు నేను చెప్పిన మాటలు గ్రామస్థాయిలోకి తీసుకెళ్లాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. గ్రామస్థాయిలో మన ప్రచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గృహసారధులు, వలంటీర్లు, మన కార్యకర్తలు, మనల్ని అభిమానించే అందరిని సమాయత్తం చేయండి. ప్రతి విషయాన్ని అందరికి చెప్పండి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ, ప్రతి గ్రామంలో మన పార్టీ జెండాను రెపరెపలాడించాలి.ప్రతి ఒక్కరి ఆశీస్సులు తీసుకుంటూ అడుగులు ముందుకు వేయాలని మరొక్కసారి మనస్పూర్తిగా తెలియజేస్తూ..మీ అందరికీ రెండు చేతులు జోడించి పేరు పేరున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామ స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా ఈ సందేశాన్ని చేరవేయాలని మనసారా కోరుతున్నాను" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

# ఎక్స్ప్రెస్ రైల్లో జనరల్ బోగీలను పెంచాలి.

## -రైల్వే అధికారులను విజ్ఞప్తి చేసిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:
దేశవ్యాప్తంగా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న రైల్వే శాఖ ప్రతి రోజు దేశంలో వివిధ ప్రాంతాలకు కోట్లాదిమంది ప్రజలు రైళ్లలోనే ప్రయాణం చేస్తున్నారు. రైల్వే శాఖ కూడా ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తుంది. ప్రమాదాలు కూడా జరగకుండా నిరంతరం రైల్వే సిబ్బంది కృషి చేస్తుంది .రైల్వే టికెట్ రేట్లు కూడా అందుబాటు ధర ఉండడం సమయానికి అనుగుణంగా రైలు నడవడం మంచి పరిణామం అని వారన్నారు.కరోనా కారణంగా ప్యాసింజర్ రైలు నిలిపివేయడం తర్వాత తిరిగి పున ప్రారంభం కావడం లేదు.కేవలం ఎక్స్ప్రెస్ రైలు తిరగడంతో ఎక్కువ రిజర్వేషన్ బోగీలు ఉన్నాయి. జనరల్ బోగీలు ప్రతి రైలు కు రెండు మాత్రమే జనరల్ బోగీలు ఉన్నాయి.దీనివల్ల పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.జనరల్ బోగీలలో ప్రజలు ఒకరిపై ఒకరు నిలుచుకొని ప్రయాణం చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు ప్రయాణం చేయాలంటే వందే భారత్ రైలు టికెట్ ధరలు తగ్గించాలి.విమాన స్థాయి ధరలు వందే భారత్ రైలుకు ఉన్నాయి. సంస్కరణల పేరుతో లాభాలు వస్తున్న రైల్వే ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేసారు.ప్రైవేటీకరణ చేస్తే ఉద్యోగాలు సంఖ్యను తగ్గడం టికెట్ ధరలు పెరగడం జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ రంగ సంస్థగా రైల్వేను కొనసాగించాలని అఖిలభారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్) గా డిమాండ్ చేస్తున్నామన్నారు.

డిమాండ్స్
1.ఎక్స్ప్రెస్ రైల్లో జనరల్ బోగీలను పెంచాలి.
2.ప్యాసింజర్ రైళ్లను పునః ప్రారంభించాలి.
3.వందే భారత్ రైల్ టికెట్ ధరలను తగ్గించాలి.
4.రైల్వే శాఖను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని





విరమించుకోవాలి.
5.ప్రయాణికుల భద్రతకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి.
6.రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి.

ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్, అంజి, చిరంజీవి, వెంకట్, హరి, చంద్ర తదితరులు పాల్గొన్నారు

# కిచక ఉపాధ్యాయుడు రాంబాబు ను తక్షణమే సస్పెండ్ చేయాలి.

ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు అక్టోబర్ 09:
ఓర్వకల్లు మండలంలోని బుగ్గరామేశ్వర డిగ్రీ కళాశాలలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అందులో బాగంగా ఓర్వకల్లు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రాంబాబును తక్షణమే విధుల నుంచి తొలగించాలని రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (అర్వీఎఫ్ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. అనంతరం రాయలసీమ రవీంద్ర నాథ్.ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న లు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలో ఒక పక్కా రోజురోజుకూ విద్యా వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నా మండల విద్యాశాఖ అధికారులు. అలాగే విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాద్యాయుడు విద్యార్థుల పై అసభ్యంగా ప్రవర్తిడం మరో పక్క అని అన్నారు. ఉప్పలపాడు గ్రామంలో ఒక విద్యార్థికి తెలుగు టీచర్ రాంబాబు ప్రవర్తన సరిగా లేక ఉయ్యాలవాడ స్కూల్ కు వెళ్ళడం జరిగింది. స్కూల్ మారినా వదలని తెలుగు టీచర్ రాంబాబు ఈ ఘటన జరిగి నాలుగు రోజులు కావస్తున్నా ఇంతవరకు ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకోవడం లేదు.ఇకానైన నిద్ర మత్తు వదిలి ఆ కీచక టీచర్ రాంబాబు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమం ఉద్రిక్తత చేస్తామని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణ .రామ్.మనోజ్ రాజు . రవితేజ.తదితరులు ఉన్నారు.






# భూమా ఆధ్వర్యంలో27 వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు.

**ధీక్షలో పాల్గొన్న స్వర్ణకారులు, పద్మశాలీలు, తొగట శాలీలు, కుర్ని శాలీలు, దేవాంగ శాలీలు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 27 వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 27 వ రోజు సోమవారం నంద్యాల నియోజకవర్గ స్వర్ణకారులు, పద్మశాలీలు, తొగట శాలీలు, కుర్ని శాలీలు, దేవాంగ శాలీలు, మరియు 39 వార్డ్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.
రిలే నిరాహారదీక్ష లో పాల్గొనే ముందు దీక్ష శిబిరం వద్ద కులమతాలకు అతీతంగా దేవుళ్ళ చిత్ర పాటలకు 108 టెంకాయలు కొట్టి నారా చంద్రబాబు నాయుడుకి ఈరోజు బెయిల్ మంజూరు కావాలని దేవుణ్ణి కోరుకోవడం జరిగింది.
సాయంత్రం ధీక్షలో పాల్గొన్నవారికి నంద్యాల పట్టణ టీడీపీ అధ్యక్షుడు మనియార్ ఖలీల్ అహ్మద్,18 వార్డ్ టీడీపీ ఇంఛార్జి రాంపల్లె రామి రెడ్డి, ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మహబూబ్ వలి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.
27 వ రోజు ధీక్షలో పాల్గొన్న వారు
39 వార్డ్ టీడీపీ ఇంఛార్జి జాకీర్ హుస్సేన్,సేపురి ప్రసాద్,ఆదినారాయణ, ఇస్మాయిల్ అలీ,అల్లా మాలిక్ జాకీర్,జయారాముడు,క్రిష్ణ,జనార్దన్,శివయ్య ఆచారి,శంకర్,శ్రీధర్,బలరాం,సత్తార్,గౌస్,అరిఫ్ బాషా,అజిస్, మరియు స్వర్ణకారులు, పద్మశాలీలు, తొగట శాలీలు, కుర్ని శాలీలు, దేవాంగ శాలీలు, పెద్ద ఎత్తున ధీక్షలో పాల్గొన్నారు.



# రాయలసీమ హక్కుల కోసం రాజకీయాలకు అతీతంగా పార్టీలన్నీ గళమెత్తాలి.

## బొజ్జా దశరథరామిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి హక్కులను హరించివేసే దిశగా భారతీయ జనతా పార్టీ దూకుడును అడ్డుకోవడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విమర్శించారు. సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ...
రాష్ట్రాల మధ్య జల వివాదాలను పరిష్కరించడానికి రాజ్యాంగం, అంతర్ రాష్ట్ర జలవివాదాల చట్టం 1956 ప్రకారం బచావత్ ట్రిబ్యునల్, బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టాలను పాలకులు ఏర్పాటు చేస్తే అదే పాలకులు ఈ చట్టాలను తూట్లు పొడుస్తూ,
రాష్ట్రాల మధ్య వివాదాలు సృష్టించైనా సరే కేవలం తమ రాజకీయ లబ్ది పొందడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ అక్టోబర్ 7 న విడుదల చేసిన జీవో ను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో లేని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎన్. జి. టి. స్టే విధించినా, నిరాఘాటంగా పనులు జరుపుకోవడానికి, అనేక నిర్మాణాలు పూర్తి అవ్వడానికి, ట్రైల్ రన్ చేసుకోవడానికి, జాతికి అంకితం చేయడానికి, పోలవరం ద్వారా ఆదా అయ్యే 45 టి ఎం సి. ల జలాలను ఎలాంటి హక్కులు లేకపోయినా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం కేటాయించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరోక్షంగా సహకరించిన అయన ధ్వజమెత్తారు. ఈ అంశంపై సరైన సమయంలో, సరైన నిర్ణయాలు, సరైన వేదికపై తీసుకొని పోకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తమ రాజకీయ లబ్ధికోసం ఆంధ్రప్రదేశ్ సాగునీటి హక్కులను పణంగా పెట్టడం తీవ్రంగా వ్యతిరేకించకపోతే రాయలసీమకు భవిష్యత్తే లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
పోలవరం లేదా పట్టిసీమ ద్వారా ఆదా అయ్యే జలాలు పూర్తిగా రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయించకపోతే, ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన రాయలసీమకు లబ్ది అటుంచి, ఇప్పుడున్న పరిస్థితి మరింత దిగజారుతుందని ఆయన భయాందోళనలు వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ సాగునీటి హక్కులను తాకట్టుపెట్టే చర్యలను నిలవరించడానికి తక్షణమే చేపట్టాల్సిన నిర్ణయాలను ఆయన ప్రకటించారు.
పోలవరం/పట్టిసీమ ద్వారా ఆదా అయ్యే కృష్ణా జలాలు ఆంధ్రప్రదేశ్ లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే జి.వో జారి చేయాలి.
కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జి.వో. రద్దు కొరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఢిల్లీ కేంద్రంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలి.
బచావత్ ట్రిబ్యునల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను అమలు పరిచేలాగా కేంద్ర ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒత్తిడి చేసుకుని రావాలి.
రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్నట్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నిర్మాణంలో ఉన్న దుమ్ముగూడెం నాగార్జునసాగర్ సాగర్ టైల్ పాండ్ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా కృష్ణా జలాల పై ఆధారపడి ఆంధ్రప్రదేశ్ లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు నికరజలాలు కేటాయింపుల జరిపే కార్యక్రమం లేదా ఆ విధంగా వెసులుబాటు కలిగే లాగా ఇంకొక ప్రాజక్టు ద్వారా గోదావరి జలాలు మళ్లించే జాతీయ



ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి అనుమతులు సాధించాలి.
కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేయాలి.
అంతర్ రాష్ట్ర జల వివాదాల చట్టం 1956 ప్రకారం నీటి పంపకం తిరిగతోడాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుంటే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కాకుండా కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి పంపిణీకి సంబంధించిన కార్యక్రమాన్ని చేపట్టాలి.
రాష్ట్రం లోని అధికార, ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలకు అతీతంగా గళమెత్తాలని, అదే విధంగా ప్రజా సంఘాలు మనకు జరుగుతున్న అన్యాయాలపై క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.
తమ రాజకీయ స్వార్థం కోసం రాయలసీమ హక్కులను తాకట్టు పెట్టే చర్యలను, పాలకుల వైఫల్యాలను ప్రజా క్షేత్రంలోకి తీసుకెళ్లి ఎండగడుతామని దశరథరామిరెడ్డి హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి,కార్యవర్గ సభ్యులు కొమ్మా శ్రీహరి, మహేశ్వరరెడ్డి, పట్నం రాముడు, భాస్కర్ రెడ్డి, షణ్ముఖరావు, క్రిష్ణమోహన్ రెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల మధ్య నీటి వివాదం.

## -జడ్పీటిసి వ్యాఖ్యలపై రైతులు ఆగ్రహం.





ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 09:
మండలంలోని రెండు గ్రామాల మధ్య గత వారం రోజుల నుండి నీటి వివాదం నెలకొందిదీనికి తోడు జడ్పీటిసి మహేశ్వర రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు గంగ ప్రధాన కాలువ నుండి పదవ బ్లాక్ ద్వారా తిమ్మాపురం, అబ్బిపురం, పుట్టుపల్లె ,బొల్లవరం గ్రామాలకు చెందిన పంట పొలాలు దాదాపు 250 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉంది. మిగిలిన నీరు వాగులు వంకల ద్వారా సమీపంలోని చెరువులకు చేరుతుంది. ఈ సాగునీరు కొంత భాగం తమ్మడపల్లె పంట పొలాలకు వెళ్లే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇదే అదునుగా భావించిన ఆయన పదవ బ్లాక్ నుండి సాగునీటిని అక్రమంగా తరలించటానికి పిల్ల కాలువల ద్వారా వివిధ మార్గాల వైపు వెళ్లడానికి అవకాశం ఉన్న ప్రధాన కూడలిలో ఒకచోట అడ్డుకట్టను తన అనుచర వర్గంతో తొలగించడంతో వివాదం నెలకొన్నట్లు రైతులు పేర్కొన్నారు. గత ఏడాది తమ్మడపల్లె గ్రామ రైతుల పంట పొలాలకు సాగునీటి కోసం 11వ బ్లాక్ ను ఆధునీకీకరణ చేపట్టి సాగునీటి ఇబ్బందులు లేకుండా స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చొరవతో సమస్యను పరిష్కరించుకున్నారు. కానీ ఇప్పుడు పదవ బ్లాక్ నుండి కూడా నీటిని అక్రమంగా తరలించుకొని పోతే పంటలు పండించుకునేది ఎలా అని రైతులు ప్రశ్నించడంతోపాటు నా అనుమతి లేకుండా తొలగించిన అడ్డుకట్టను అధికారులు మరల ఏర్పాటు చేస్తే వారిని ఇంటికి పంపిస్తానని పేర్కొనడం వివాదాస్పదంగా మారింది. ఇతర గ్రామాల రైతులు తమ పొలాలకు తాగునీరు రాకుండా అడ్డుకట్ట వేసి నీటిని వాడుకోవడంతో తొలగించడానికి చర్యలు తీసుకున్నానని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది కాలువలు నిర్మాణ సమయంలో అధికారులు ఏర్పాటు చేసిన దిమ్మలను తొలగించారని మరలా రైతులు కొంత మొత్తంలో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టిన దానిని కూడా తొలగించడంతో రైతులు తెలుగు గంగ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారుల ను చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. తెలుగు గంగా డి ఈ నాగ మధుసూదన రావు మరియు ఏఈ జగదీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంలోనే జడ్పిటిసి ఫోన్ ద్వారా సంప్రదించగా పై వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదంగా మారింది. ఏదైనా సమస్య ఉంటే అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించాల్సిన ప్రజా ప్రతినిధి అధికారులను సస్పెండ్ చేయిస్తానని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం పలు విమర్శలకు తావిస్తోంది.

# రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:
నంద్యాల పట్టణంలోని రావుస్ గర్ల్స్ కాలేజీలో రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల మరియు ఉదయానంద కార్కినోస్ టీమ్ హాస్పిటల్ వారిచే సర్వైకల్ క్యాన్సర్ మరియు బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా దండే దస్తగిరి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ తరపున 60 లక్షల రూపాయలతో ఉదయానంద హాస్పిటల్ లో క్యాన్సర్ టెస్టింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందస్తు జాగ్రత్తలు, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఉంటే బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ ను జయించవచ్చని దండే దస్తగిరి తెలిపారు. విలువైన సమయాన్ని వెచ్చించి విద్యార్థినిలకు బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడానికి తోడ్పడిన ఉదయానంద హాస్పిటల్ వైద్యులను ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ దండే దస్తగిరి అభినందించారు. డాక్టర్ గీతా వాణి గైనకాలజిస్ట్, డాక్టర్ సుస్మిత రేడియేషన్ ఆంకాలజిస్ట్ మాట్లాడుతూ మహిళలు ఎలాంటి అపోహలు పడకుండా అప్పుడప్పుడు బ్రెస్ట్ క్యాన్సర్ గురించి సర్వైకల్ క్యాన్సర్ గురించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. డాక్టర్ వి.వి సుబ్బారెడ్డి, క్లినికల్ ఆపరేషన్స్, డాక్టర్ చేతన సీనియర్ మేనేజర్ పాల్గొని విద్యార్థినీల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ సంగమేష్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల, ఉదయానంద హాస్పిటల్ వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.





# ఏసీబీ వలకు చిక్కిన అవినీతి చేప.

ఆంధ్ర ప్రగతి ఆదోని అక్టోబర్ 09:
ఏసిబి వలకు ఆదోని మున్సిపల్ మేనేజర్ విజయ్ భాస్కర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు చరణ్, మహాలక్ష్మి లు చిక్కారు.సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో కర్నూలు జిల్లాలోని ఆదోని మున్సిపల్ కార్యాలయం పైన కర్నూలు జిల్లా ఏసీబీ డిఎస్పీ శ్రీ వెంకటాద్రి గారి ఆధ్వర్యంలో ఐదు మంది సీఐ ల బృందం శ్రీయుతులు తేజేశ్వర రావు, ఎంబి కృష్ణ రెడ్డి, వంశీ నాథ్, ఇంతియాజ్ బాష, బి. కృష్ణయ్య, ఎస్సై సుబ్బా రాయుడు, సిబ్బంది ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు జరిగాయి. ఆదోని మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ మేనేజర్ విజయ్ భాస్కర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ చరణ్, జూనియర్ అసిస్టెంట్ మహాలక్ష్మి లు కలిసి ఓ పాఠశాలలో పనిచేస్తున్న శ్రీనివాసులు అనే ఉపాధ్యాయుడి నుంచి తన సస్పెన్షన్ కాలానికి చెందిన వేతనాలు ఇతరముల నాన్ డ్రాయల్ సర్టిఫికెట్ మంజూరు కొరకు 50, 000 రూపాయలు డిమాండ్ చేశారు. ముప్పై వేల రూపాయలకు ఒప్పందం కుదిరింది. మొదట ఐదు వేలు ఇచ్చి నమ్మించి ఆ తర్వాత ఏసీబీ ని ఆశ్రయించారు. ఈరోజు 20, 000 ఇచ్చే సమయంలో కర్నూలు ఏసీబీ డీఎస్పీ శ్రీ వెంకటాద్రి మరియు ఐదు మంది సిఐ ల బృందం దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు దాదాపు నెల రోజులుగా ఈ వ్యవహారం పైన నిఘా పెట్టినట్లు తెలుస్తోంది.
ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ శ్రీ వెంకటాద్రి గారు మాట్లాడుతూ ఈ ముగ్గురిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పట్టా ఇచ్చారు ఇంటి స్థలాలు మరిచారు.



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు అక్టోబర్ 09:
నంద్యాల జిల్లాలోని ఆత్మకూర్ తాలకాలో తలకాలోని కొత్తపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇళ్ల పట్టాలు 2004 సంవత్సరంలో గత ప్రభుత్వాలు పట్టాలు మంజూరు చేయడం జరిగింది. కానీ ఇంతవరకు ఇండ్ల స్థలాలు చూపించడం లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏ సుబ్బరాయుడు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ముఖ్యంగా పై నాయకుడు మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలోని ఇళ్ల పట్టాలి ఇచ్చి 20 సంవత్సరాలు పైగా అయినా రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకులకు తల వంచి పేదవారికి అన్యాయం ఎమ్మార్వో సంధించకపోవడం వలన ఈరోజు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు కార్యాలయంలో ఆర్డీవో కి మెమొరండా ఇవ్వడం జరిగింది. ఇల్లు లేని నిరుపేదలకు తక్షణమే ఇల్లు మంజూరు చేసి ఇవ్వాలని ధర్నా నిర్వహించడం జరిగిందిలేనిపక్షంలో విలులేని నిరుపేదలందరి కొత్తపల్లి మండల నిర్వాసితుల అందరికీ న్యాయం చేకూర్చే అంతవరకు పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి కే యం యు జిల్లా ఉపాధ్యక్షురాలు జి లక్ష్మీదేవి మండల కార్యదర్శి మద్దిలేటి రాణి కొత్తపల్లి మండల కార్యదర్శి మాణిక్యమ్మ నాగమణి నరసయ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల మధ్య చిచ్చురేపుతున్న వాఖ్యిలు సరైనవి కావు.

## సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ జిల్లాకార్యదర్శి గాలి రవిరాజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:
నంద్యాల జిల్లా మహనంది మండలంలోని గ్రామాలలో నీటి వివాదాలకు తావిచ్చేలా మాట్లాడిన జడ్పిటిసి పై చర్యలు తీసుకోవాలని సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనంది మండలంలోని తెలుగుగంగా ప్రధాన కాల్వల నుండి సుమారు రెండు వందల యాభై ఎకరాలకు సాగునీరు అందించాల్సి వుండగా మిగులగా పారుతున్న జలాలు కాల్వల ద్వారా ఇంకొన్ని గ్రామాల పంటపొలాలకు చేరిన అనంతరం చెరువుకు చెరుతుందని దీనిని అదునుగా భావించి బ్లాక్ లనుండి సాగునీటిని అక్రమంగా తరలించుకుందామని ప్రధానంగా వున్న అడ్డుకట్టలను తొలగించి రైతులను వివాదం లోకి లాగుతున్న జడ్పిటిసిపై చర్యలు తీసుకోవాలని ఆయన పెర్కోన్నారు. అధికారులు పోలీసులు కలుగజేసుకుని గ్రామాలలో వివాదాలు జరగకుండా శాంతిభద్రతలను ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# శిరివెళ్ళ సి ఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వంశీధర్.



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ అక్టోబర్ 09:
శిరివెళ్ళ సీఐగా నూతనంగా వంశీధర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ చంద్రబాబు నాయుడు నంద్యాల ఫ్యాక్షన్ జోన్ కు బదిలీ కావడంతో చిత్తూరులో పనిచేస్తున్న యస్. వంశీధర్ శిరివెళ్ళకు బదిలీ చేశారు.

# బీకేసింగ్ ప్రభుత్వ భూముల ఆక్రమణ పై సమగ్ర విచారణ జరిపించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:
నంద్యాల జిల్లాలో తిరుమలగిరి ఎస్టేట్ అగ్రసేని ఎస్టేట్ పేర్లతో రియల్ ఎస్టేట్ యజమాని బికే సింగ్ ప్రభుత్వ భూములను భూకబ్జాలు చేసి వెంచర్లు ద్వారా ప్రభుత్వ ఖజానాను గండి కొట్టే విధంగా ప్రయత్నిస్తున్న బికే సింగ్ అక్రమ ఆస్తులపై సమగ్ర విచారణ జరిపించాలని. ఆత్మకూరు ఆర్డీవో మురియాందాస్ ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా ప్రభుత్వ ఉద్యోగాలను లక్షల రూపాయలకు అమ్ముకుంటూ అవినీతికి పాల్పడూ తున్నాడని జిల్లా ఉన్నతా అధికారులతో ఎంక్వైరీ కమిటీ వేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలోని డిఆర్ఓ పుల్లయ్యకి డిమాండ్స్ కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు.ఏ.ధనుంజయుడు. సిపిఐ పట్టణ సహయ కార్యదర్శి సోమన్న. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ.
నంద్యాల జిల్లా కలెక్టర్ రెవెన్యూ యంత్రాంగాన్ని సక్రమమైన పద్ధతిలో నడుపుతూ ప్రజా పాలన నిర్వహిస్తుంటే కొంతమంది రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడుతూ భూకబ్జాలు చేసే వారికి వత్తాసు పలుకుతూ. అక్రమమైన పద్ధతిలో ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకుంటూ ప్రభుత్వ ఖజానాను గండి కొడుతున్నారని అందులో ఆత్మకూరు ఆర్డీవో మురియందాస్. పాణ్యం మండల తహసిల్దార్ కార్యాలయంలోని కొంతమంది రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అవినీతికి పాల్పడి వత్తాసు పలుకుతూ ప్రభుత్వ భూములను అప్పనముల అప్పగిస్తున్నారని విమర్శించారు.
రియల్ ఎస్టేట్ వ్యాపారి బీకేసింగ్. ఉమ్మడి జిల్లాలో తిరుమలగిరి ఎస్టేట్. అగ్రసేని ఎస్టేట్ పేర్లతో అవినీతికి పాల్పడుతున్న రెవెన్యూ అధికారులను తన చెప్పు చేతుల్లోకి తీసుకుంటూ భూకబ్జాలు చేస్తున్నాడని జిల్లా ఉన్నతాధికారులు



అతని అక్రమ ఆస్తులపై సమగ్ర విచారణ జరిపించాలని. ప్రభుత్వ ఉద్యోగాలను అవినీతికి పాల్పడుతూ అమ్ముకుంటున్న ఆత్మకూరు ఆర్డీవో మురియందాస్ పై ఎంక్వైరీ కమిటీ వేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని బి కే సింగ్ భూకబ్జాలు చేసే ఆక్రమించిన ప్రభుత్వ భూములలో ఎర్రజెండాలు పాతి పేద ప్రజలకు అందజేస్తామని పై నాయకులు తెలిపారు.

# జీతాల కోసం ప్రతి నెల ఎదురుచూపులేనా..?

**-ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు. బి. మాధవ స్వామి .**




ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:
ఉద్యోగ ఉపాధ్యాయులు గత కొన్ని నెలలుగా జీతాల కోసం ప్రతి నెల 10 నుండి 15వ తేదీ వరకు ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తుందని అలా జరగకుండా ఉండాలి అంటే ఉద్యోగ ఉపాధ్యాయులకు 1వ తేదీ జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. మాధవస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్టోబర్ నెల పదో తేదీ కావస్తున్న చాలా మంది ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఇంతవరకు జీతాలు జమ కాకపోవడం చాలా అన్యాయమని పేర్కొన్నారు. ప్రతినెల బ్యాంకులలో ఈఎంఐలు కట్టాల్సి ఉండటం జీతాలు సమయానికి పడకపోవడం వల్ల ఎక్కువ పెనాల్టీ కట్టాల్సి రావడం ఇంటి బాడు గా, పాల బిల్లు, కూరగాయలు, పండ్లు, సరుకులు, నిత్యవసరాలు తీర్చుకోవడం ఉద్యోగ ఉపాధ్యాయులకు కష్టతరం అయిపోయిందని కనుక ప్రతినెల ఒకటవ తేదీని జీతాలు చెల్లించాలని కోరారు. నెల అంతా కష్టపడి పనిచేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సబమని ప్రశ్నించారు. కనుక సకాలంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే 2019 నుండి ఫెయిల్ అయిన పదవ తరగతి విద్యార్థులకు సప్లమెంటరీ ఎగ్జామ్స్ రాయుటకు ఫీజు చెల్లింపును ప్రతి ఒక్క విద్యార్థి చెల్లించేలా ప్రధానోపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఒకవేళ విద్యార్థులు చెల్లించకపోతే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేయడం ఎంతవరకు సబబని, దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులపై విద్యార్థులు ఫీజు కట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపే అధికారులు కట్టకపోయినా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కట్టాలని చెప్పడం కంటే ప్రభుత్వమే ఎటువంటి ఫీజు చెల్లించకుండా విద్యార్థులు పరీక్ష రాసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పాఠశాలల నిర్వాహణకు గానూ నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బనగానపల్లె ఏపీటీఎఫ్ డివిజన్ కార్యాలయంలో మండల అధ్యక్షులు జె. వెంకట కృష్ణుడు అధ్యక్షతన సమావేశంలో పాల్గొని జిల్లా అధ్యక్షులు బి.మాధవ స్వామి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎం. మధుసూదన్ రావు రాష్ట్ర కౌన్సిలర్ వి. సుబ్బరాయుడు నాయకులు కె. రమేష్, కె. శేఖర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.


# "అన్ని అర్హతలు ఉన్న పెన్షన్ మంజూరు చేయని వైనం."

**-తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్న పెన్షన్ ధారుడు.**

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు అక్టోబర్ 09:
బండి ఆత్మకూరు మండలం,చిన్నదేవలపురం గ్రామానికి చెందిన ఈ వ్యక్తి పేరు అడ్డాకుల ఈశ్వరయ్య.వయసు 51సంవత్సారాలు.ఇక వివరాలలోకి వెళ్తే ,ఇతను తన చిన్నప్పటి నుంచి డప్పు వాయిద్య కారుడు.చిన్న చిన్న కులీ పనులు చేసుకుంటూ,ఏవైనా శుభకార్యాలు జరిగితే డప్పు వాయించి వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషించుకుంటడు.అంతేకాక ఇతడికి ప్రభుత్వం ద్వారా వచ్చిన డప్పు వాయిద్యాల కి సంబంధించిన గుర్తింపు కార్డులు కూడా ఉన్నాయని తెలిపాడు.డప్పు కళాకారుల పెన్షన్ కి అర్హుడే కానీ,పెన్షన్ కి మంజూరు చేసుకోవడానికి ప్రభుత్వం 50సంవత్సారాలు పూర్తి అయ్యి ఉండాలన్న నియమం విదితమే.కొంత కాలం క్రితం ఈయనకు 50 సంవత్సారాలు పైబడటం తో,పెన్సిన్ కి మంజూరు చేసుకోవడం కోసం సచివాలయం వెళ్తే,సదరు వెల్ఫేర్ అసిస్టెంట్"చూద్దాం పో,మళ్ళీ చేస్తా" అని అని చెప్తూ కాలం సాగిస్తున్నాడు అని


అడ్డాకుల ఈశ్వరయ్య
Addakula Eswaraiah
పుట్టిన తేదీ / DOB : 01/01/1973
పురుషుడు / Male
8124 3113 9253
ఆధార్ – సామాన్యుని హక్కు







ఆవేదన వ్యక్తంచేశాడు.తనకి పెన్షన్ మంజూరు చేసి,న్యాయం చెయ్యలని అధికారులను వేసుకుంటున్నాడు.

# జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలలో బాల అకాడమీ విద్యార్థుల ఘనవిజయం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 09:
కర్నూలు మరియు నంద్యాల ఉమ్మడి జిల్లాల మధ్య జరిగిన అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు బాక్సింగ్ పోటీలు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా నంద్యాల జిల్లా లోని మున్సిపల్ హైస్కూలు నందు 7 వ తేదిన జరిగిన బాక్సింగ్ పోటీలలో బాల అకాడమీ రవీంద్రహైస్కూలు విద్యాసంస్థల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడము జరిగినది. ఇందులో భాగంగా జూనియర్ విభాగంలో 3 numbers . 1. S .రంజాన్ షరీఫ్ (%B) (38 to 40k.gs)
2. వా% అమనుళ్ళ జైద్ 46 to 48 K.gs). 3. యస్. అశ్విన్ (B) (48 to.50 kgs) మరియు
సీనియర్ విభాగములో 4 బాలురు ఎవరనగా.
1. అబూసుఫియాన్ (3) (48 %to 50kgs)
2. తౌఫిక్ (B) (63 to 66kg)
. 3. మదన్ సుకుమార్ రెడ్డి (B) (66 + 70 kg ).
4.యస్. ఎం.డి. జోహైబ్ (B) (80+ kgs) మరియు
బాలికల సీనియర్ విభాగంలో ఏడుగురు ఎవరనగా
1. కె .మౌనిక (-42 kgs).
2 ఎస్.అఫియా (46 to 48 kg).
3. జి.ప్రియాంక(48 to 50 kg).
4. యస్. సుహాన (50 to 52 kgu).
5.జి.. నాగమల్లీశ్వరి (60 to 63 ks).
6. వి. దీపిక (63 to 66 kg).
7. యస్. శరణ్య (75 to 80 kg ). లు తమ ప్రతిభను చాటారు.



త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం. జరిగినది. తమ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను మరియు కోచ్ మహేష్ ను పాఠశాల . కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ , ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీ లత మేడం ప్రత్యేకమైన అభినందనలను తెలియజేశారు.

# పేదల అనుభవిస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి.


ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు అక్టోబర్ 09:
బండి ఆత్మకూరు మండలం ఏ కోడూరు గ్రామంలోని దళితులు పేదలు 50 సంవత్సరాలు నుండి అనుభవిస్తున్నపోరంబోకు భూములకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి డేవిడ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ఏ కోడూరు గ్రామంలో పేదలు 50 సంవత్సరాలు నుండి అనుభవిస్తున్న భూములకు పట్టాలిచ్చి హక్కులు కల్పించాలని అధికారులు ఇప్పటికైనా భూములను సర్వే చేసి ఆన్లైన్లో నమోదు చేసి సర్వహక్కులు కల్పించాలని భూములు సాధించే వరకు పేదల ఐక్యంగా నిలబడి పోరాటాలు నిర్వహించాలని కోరారు మండల




నాయకుడు డేవిడ్ రామచంద్రుడు సుబ్బారాయుడు చంద్రబాబులు మాట్లాడుతూ పేదల అనుభవించే భూములకు పట్టాలు ఇవ్వకపోతే తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రత్నమయ్య మాట్లాడుతూ పేదలు అనుభవిస్తున్న భూములకు పట్టాలిచ్చేవరకు పోరాటాలు నిర్వహించాలని మీరు చేసే పోరాటాలకుపోరాటాలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూములు అనుభవిస్తున్న పేదలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహానంది ఆలయంలో అద్భుతం..!

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 09:
నంద్యాల జిల్లా మహానంది పుణ్యక్షేత్రంలోని కోనేరు ఓ అద్భుతం అనే చెప్పాలి. ఎందుకంటే ఈ కోనేరులో కాలాలతో సంబంధం లేకుండా నిరంతరం నీరు ప్రవహిస్తూ ఉంటుంది. ఎంతో స్వచ్ఛమైన నీటితో కోనేరు ఎప్పుడూ నిండుకుండలా ఉంటుంది. అంతేకాదు ఆ కోనేరు చుట్టుపక్కల వందలాది ఎకరాలకు సాగునీరును అందిస్తోంది. కానీ ఈ కోనేరులోకి నీరు ఎక్కడినుంచి వస్తుందనేది పెద్ద మిస్టరీ. ఈ మిస్టరీని ఛేదించేందుకు కోనేరుపై అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు జరుపుతున్నారు. ఎండాకాలం, వానాకాలంలో కూడా ఈ కోనేరులో నీటిమట్టం ఒకేలా ఉంటుంది. ఇందులోకి ఐదు దారలుగా వచ్చి పడే నీరు ఎక్కడినుంచి వస్తుందో ఎవరికీ తెలియదు. ఈ కోనేరులో స్నానమాచరిస్తే అనారోగ్యాలు నయమవుతాయనే ప్రచారం కూడా ఉంది. అందుకే దేశం నలుమూలలనుంచి భక్తులు ఈ ఆలయాన్ని దర్శించేందుకు పెద్దసంఖ్యలో తరలి వస్తుంటారు. మహానంది క్షేత్రాన్ని తీర్థ క్షేత్రం అని కూడా పిలుస్తారు. ఆలయంలోని శ్రీ మహానందీశ్వర స్వామి విగ్రహం క్రింది నుంచి నీరు ప్రవహిస్తూ రుద్రగుండం కొనేరులోకి వస్తుంది. అక్కడి నుంచి బ్రహ్మ,విష్ణు గుండం కొనేరులోకి వస్తుంది. ఈ నీరు మహానంది చుట్టుప్రక్కల గల వందల ఎకరాల పంటపొలాలను సస్యశ్యామలం చేస్తోంది. ఈ క్షేత్రంలో ఎక్కడ తవ్వినా 10 అడుగుల లోతులోనే జలం ఉబికి వస్తుంది. అయితే మహానంది క్షేత్రం కోనేరులోకి నీరు ఎక్కడి నుంచి వస్తుందనేది అంతుపట్టని రహస్యంగా స్థానికులు చెప్పుకుంటారు. ఈ కోనేరులోకి నీరు ఎక్కడి నుంచి వస్తుందో తెలుసుకునేందుకు గతంలో అనేక మంది చాలా ప్రయత్నాలు చేశారు కాని ఎలాంటి ఆధారాలు లభించలేదు. కోనేరులో ఉండే



నీరు ఎంతో స్వచ్ఛంగా ఉండటంతో పాటు నీటిలో ఔషధగుణాలు కూడా ఉన్నాయనేది చరిత్రకారులు చెబుతున్న మాట.